@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || గురువారం 28, డిసెంబర్ 2023 || పేజీలు: 04




# సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

## కొత్త రేషన్ కార్డులు లేనివారూ దరఖాస్తు చేసుకోవచ్చు

- అవసరమైన వారికి కార్డులూ ఇస్తాం
- గడీల పాలనను ప్రజల చెంతకు తెచ్చాం..
- మేడిగడ్డపై విచారణ సాగుతోంది
- అప్పులకుప్పను చేసి.. ఖాళీ బిందెలు ఇచ్చారు
- లక్షకోట్లలో కెసిఆర్ నుంచి లక్ష రాబట్టాం
- అసెంబ్లీలో బావాబామ్మర్దులు తంటాలు పడ్డారు
- 22 కొత్త క్రూజర్లు కొని దాచారు
- ఏడాది లోగా 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతాం
- మీడియాతో సిఎం రేవంత్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్27:

**గడీల మధ్య ప్రజలకు** దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందించారు. కేటీఆర్ దోచుకున్న లక్షకోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష ఇచ్చారు. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచి పెట్టారని అన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేని వారు మిగతా 2లో..



# సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ జయభేరి

## సీపీఐ అనుబంధ సంఘానికే జై కొట్టిన సింగరేణి ఓటర్లు

### 5 ఏరియాల్లో ఏఐటీయూసీ, 6చోట్ల ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘాలుగా గెలుపు..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 27:

**సింగరేణి గుర్తింపు** కార్మిక సంఘం ఎన్నికల్లో సీపీఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ సత్తా చాటింది. మొత్తం 11 ఏరియాల్లో గురువారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 39,773 మంది ఓటర్లు ఉండగా.. 37,447 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా అత్యధిక ఓట్లతో నక్షత్రం గుర్తుకు కార్మికులు పట్టం కట్టారు. దీంతో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించింది.

బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామ గుండం-1, రామగుండం-2, రామ గుండం-3 ప్రాంతాల్లో ఏఐటీయూసీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అత్యధిక ఓట్లతో ఆయా ప్రాంతాల్లో ప్రాతినిధ్యం దక్కించుకుంటూనే అత్యధిక ఓట్లను రాబట్టింది. ఒక్క శ్రీరాంపూర్‌లోనే 2,166 ఓట్ల ఆధిక్యం చేజిక్కించుకోవడం పోలింగ్‌లోనే టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఇల్లెందు, మణుగూరు, కార్పొరేట్‌లో ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ స్వల్ప ఆధిక్యంతో ప్రాతినిధ్యం నిలుపుకోగలిగింది. 20 12, 2017లో సత్తా చాటిన బీఆర్ఎస్ అను బంధ టీజీబీకేఎస్ ఈసారి ఎన్నికల్లో ఖాతా తెరవలేదు.


**పోలింగ్ సరళి ఇలా...!**

సింగరేణి వ్యాప్తంగా 11 మిగతా 2లో..







నేటి ఫోకస్ న్యూస్
గురువారం 28, డిసెంబర్ 2023



## పార్లమెంట్ ఎన్నికల వేళ రాహుల్ రెండోవిడత యాత్ర

- భారత్ న్యాయ యాత్రగా నామకరణం
- జనవరి 14 నుంచి మార్చి 20 వరకు కొనసాగింపు
- 14 రాష్ట్రాల్లో 6200 కిలోమీటర్ల యాత్ర
- మణిపూర్‌లో ప్రారంభం.. ముంబైలో ముగింపు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-డిసెంబ్27:**

పార్లమెంట్ ఎన్నికలు దూసుకు వస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి యాత్ర చేపట్టనున్నారు. 'భారత్ న్యాయ' పేరిట ఈసారి యాత్ర నిర్వహించ నున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి ప్రారం భించి పశ్చిమ తీరం వరకూ యాత్ర చేపట్టనున్నారు. జనవరి 14న యాత్ర ప్రారంభం కానుంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర జరగనుంది. ఈ మేకు కాంగ్రెస్ షెడ్యూల్‌ను ఖారరు చేసింది. ఈసారి యాత్రను హైబ్రిడ్ మోడ్‌లో రాహుల్ గాంధీ నిర్వహించనున్నారు. బస్ ద్వారా, అక్కడక్కడా కాలినడకన రాహుల్ భారత్ న్యాయయాత్ర సాగనుంది. ఇది రాజకీయ యాత్ర కాదని.. రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని పార్టీ ప్రతినిధి కేసీ వేణుగోపాల్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు 'భారత్ న్యాయ్ యాత్ర' అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయను న్నారు. మొత్తం 14 రాష్ట్రాల్లోఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. మేరకు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. 'భారత్ జోడో యాత్రలో ఎదురైన అనుభవాల తో రెండోసారి రాహుల్ గాంధీ పాదయా త్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్‌లో యాత్ర కొనసాగుతుంది. తేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు.ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలన లో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకో వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.

## ఓడిన అభ్యర్థులే ఇన్‌చార్జులు

(మొదటి పేజీ తరువాయి..)



అలాగే పార్టీ ఓటమి పాలైన నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్ని కల దిశగా పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసే బాధ్యతను ఓడిన అభ్యర్థులకే అప్పగించింది. ఓటమి పాలైన నేతల్లో ఎక్కువమంది మాజీ శాసనసభ్యులే ఉండటంతో వీరినే నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలుగా ప్రకటించారు. నియోజ కవర్గ పరిధిలోని ఎమ్మెల్సీలు, ఇతర కీలక నేతలు, కేడర్‌ను సమన్వయం చేసే బాధ్యతను వీరు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఏ లోక్‌సభ నియోజకవరా నికి ఎవరు అభ్యర్థి అనే అంశంతో సంబంధం లేకుండా నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలు, కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలను ఆదేశించారు. రాష్ట్రం నుంచి 17 మంది ఎంపీలు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తుండగా ఇందులో బీఆర్ఎస్‌కు చెందిన వారు 9 మంది ఉన్న విషయం తెలిసిందే. వీరంతా సమావేశాలకు అందుబాటులో ఉండాల ని తుంటి ఎముకకు శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు సుమారు వారం రోజుల క్రితం ఆదేశించారు. అయితే వైద్యుల సూచన నేపథ్యంలో ఈ భేటీలు వాయిదా పడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ పార్టీ యంత్రాంగాన్ని లోక్‌సభ ఎన్నికల దిశగా సన్నద్ధం చేయడంపై కసరత్తు కొనసాస్తున్నారు. చేవెళ్ల, కరీంనగర్, నిజామాబాద్, కరీంనగర్ లోక్‌సభ నియోకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులపై పార్టీ అధినేత స్పష్టత ఇవ్వడంతో ఆయా ప్రాంతాల్లో ఎన్నికల కార్యాచరణపై దృష్టి కేంద్రీకరించారు. చేవెళ్ల లోక్‌సభ సెగ్మెంట్ (సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి) పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలతో రెండురోజుల క్రితమే సమన్వయ సమావేశం నిర్వహించారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అన్నారు. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల పక్రియ జరగదు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యులను నియమిస్తాం. అనంతరం ఉద్యోగ నియామకాలు చేపడతాం. గ్రూప్– 2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుంది. గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. 6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబడతాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చూస్తే.. ఖాళీ బిందలే ఉన్నాయి.. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం ఊడ్చుకుని వెళ్లిందంటూ స్పష్టం చేశారు. మేం లంకె బిందెలు అని వస్తే.. ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని.. ఇప్పుడు అంతా సెట్ రైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు పథకం డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. గతంలో నాలుగు నెలలపాటు వేస్తూ వచ్చారని.. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన మొదలుపెట్టారని.. ఇప్పుడు డిసెంబర్ 20వ తేదీ నుంచి నిధుల జమ చేస్తూ వస్తున్నట్లు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం.. అన్ని ఖాతాలను ఖాళీ చేసి వెళ్లాడని.. ఖజానా ఖాళీ చేసి వెళ్లాడని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. గత పదేళ్లలో ప్రభుత్వం



ప్రజలకు అందుబాటులో లేదని, ప్రజావాణిలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే అందుకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోసారని అన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ మీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు. గతంలో గడీల మధ్య పాలనా నడిచిందని.. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల కోసం వారి వద్దకు వెళ్తుందన్నారు. ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదని, సచివాలయం లోపల మీడియా సమావేశం ఉంటుందని ఎవరైనా ఊహించారా అని అడిగారు. ఇక మీదట సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్ ఉంటుందన్నారు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. గతంలో ఎల్ అండ్ టి కట్టిన భవనాలు ఇక్కడ ఉండేవని, ఈ భవనాలను ఏ ఆస్పత్రికో ఉపయోగించి, మరోచోట సచివాలయం కట్టివుంటే నిధులు ఆదా అయ్యేవని అన్నారు. ఇలా ఎందుకు కట్టారో తెలియంది కాదన్నారు.

కేటీఆర్ తన లక్ష కోట్ల దోపిడీలో లక్ష రూపాయలు సహాయం చేసేలా చేశామన్నారు. త్వరలో కూడా మరిన్నీ కూడా కక్కించే పరిస్థితి తీసుకువస్తామన్నారు. అసెంబ్లీ బావ బామర్థులు ఆరాటమే కనిపించిద ని.. మేం అసెంబ్లీలో వాస్తవాలు చెప్పామన్నారు. ప్రజావాణి వందకు వంద శాతం పూర్తి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సైనిక్ స్కూల్ ఎందుకు ఆగిందో బీఆర్ఎస్ వాళ్లే చెప్పాలన్నారు. కేసీఆర్ 22 ల్యాండ్ క్రూజర్లు కొని విజయవాడలో దాచిపెట్టారని ఆరోపించారు. మూడోసారి సీఎం అయ్యాక వాటిని వాడాలని అనుకున్నారని తెలిపారు. ఒక్కో ల్యాండ్ క్రూజర్ ధర రూ. 3 కోట్లు ఉంటుందన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఖచ్చితంగా భర్తీ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి.. రాష్టాన్ని అప్పులపాల్జేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే చెబుతోంది. అయితే.. తాము అప్పుల కంటే ఆస్తులను సృష్టించి.. రాష్ట్రానికి అందించామని బీఆర్ఎస్ చెబుతోంది. ఈ రెండు పార్టీల మధ్య మరో కొత్త విషయం ప్రజలకు తెలిసింది. బీఆర్ఎస్ వాళ్లు ఆస్తులు కాదు.. అప్పులు చేసి వెళ్లారంటూ తనదైన స్టైల్లో చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాన్వాయ్ కోసం నేను కొత్త బండ్లు కొనను.. ఖర్చు పెట్టను అని ముందుగానే అధికారులకు చెప్పాను. పాతబండ్లనే రిపేర్ చేసి, అడ్జెస్ట్ చేసి ఇవ్వండి అని అధికారులకు చెప్పాను. అయితే.. నేను సీఎం అయిన10 రోజుల తర్వాత ఒక విషయం తెలిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 22 కొత్త ల్యాండ్ క్రూజర్లు కొని దాచి పెట్టింది. ఈ విషయాన్ని ఓ అధికారి వచ్చి నాతో చెప్పాడు. కొత్త 22 ల్యాండ్ క్రూజర్లను విజయవాడలో దాచి పెట్టాం. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయగానే మళ్లీ తీసుకొద్దామని అనుకున్నామని చెప్పాడని తెలిపారు. అసలు ఇన్ని వందల వాహనాలు ఉన్నప్పుడు కొత్తవి అవసరమా..? అని ప్రశ్నించారు. ఒక బండికి దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, బు÷–లలెట్ ప్రూఫ్ చేయిస్తే.. ఇంకొంచెం ఎక్కువ ఖర్చు అవుతుందన్నారు. ఇలాంటివి కేసీఆర్ సృష్టించిన సంపద అని చెప్పారు. 22 కొత్త ల్యాండ్ క్రూజర్ల వాహనాలు ప్రభుత్వ ఆస్తి.. తప్పనిసరిగా వాటిని తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ జయభేరి

(మొదటి పేజీ తరువాయి..)

ఏరియాల్లో ఏర్పాటు చేసిన 84 పోలింగ్ కేంద్రాల్లో 39,773మందికి 37,447 (94.15 శాతం) మంది ఓటుహక్కు వినియోగించుకు న్నారు. గురువారం ఉదయం నుంచే కార్మికులు బారులు దీరారు. దీంతో గంట గంటకూ పోలింగ్ శాతం పెరిగింది. అన్ని ఏరి యాల్లో కలిపి ఉద యం 8గంటల వరకు 14.62 శాతం పోలింగ్ నమోదుకాగా, 9గంటలకు 27. 05 శాతం, 10గంటలకు 38.67శాతం, 11గం టలకు 49.89శాతం, 12గంటలకు 59.33 శాతం, మధ్యాహ్నం 1గంటకు 67.67శాతం 2గంటలకు 75.41శాతం, 3గంటల వరకు 85.92 శాతం, 4గంటలకు 93.09 శాతం, పోలింగ్ ముగిసే సాయంత్రం 5గంటల వరకు మొత్తంగా 94.15 పోలింగ్ శాతంగా నమోదైంది. ఏరియాల్లో ప్రాతిని ధ్య సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికకు బుధ వారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిం చిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 39,773 ఓట్లకు గాను 37,468 ఓట్లు పోల య్యాయి. 94.20 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా ఇల్లెందు ఏరియాలో 98.37 శాతం, అతి తక్కువగా శ్రీరాంపూర్, రామగుండం-3 ఏరియాల్లో 93 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల బందోబస్తుకు సింగరేణివ్యాప్తంగా 450 మంది పోలీసులను నియమించారు. సా యంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియగానే బ్యాలెట్ పెట్టెలను లెక్కింపు కేంద్రాలకు తరలిం చారు. రాత్రి 7 గంటల నుంచి డివిజన్ల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. సింగరేణి ఎన్నికల ప్రధానాధికారి శ్రీనివాసులు పోలింగ్ నిర్వహణను పర్యవేక్షించారు.

బెల్లంపల్లి - 122
మందమర్రి - 467
శ్రీరాంపూర్ - 2166
రామగుండం-1 -451
రామగుండం-2 - 358
**మొత్తం ఓట్లు-3564 మెజారిటీ**

**ఐఎన్‌టీయూసీ గెలుపొందిన స్థానాలు..**

కార్పొరేషన్ - 342
కొత్తగూడెం - 233
మణుగూరు - 2
ఇల్లందు - 46
భూపాలపల్లి - 801
రామగుండం-3 - 704
**మొత్తం-2128 మెజారిటీ**

## కాంగ్రెస్ హామీలపై అనుమానాలు

### రైతుబంధు ఇంకా జమకాలేదు
### నిరుద్యోగ భృతిపై స్పష్టత లేదు: కవిత

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్27:**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన్గ ÷లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకాలు చేశారు. అయితే మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని తెలంగాణ మంత్రులు చెబుతున్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజా పాలన పేరుతో లబ్దదారుల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు కార్యచరణను రూపొందించారు. ఈకార్యక్రమం డిశంబర్ 28 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు, మూడు అంశాల పట్ల గ్రామాల్లో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఈ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. రాష్ట్రంలో 44 లక్షల మంది పెన్షన్ దారులు వున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారికి నెలకు ఇస్తామన్న రూ. 4000 నేరుగా ఇవ్వొచ్చు అని సూచించారు. ది

ప్రతి నెలా పెన్షన్ తీసుకునే వారిని కొత్తగా అర్జీ పెట్టుకోండి అనడం సరైంది కాదన్నారు. రైతుల అకౌంట్‌లో రైతు బంధు ఇప్పటి వరకూ జమ చెయ్యలేదని తెలిపారు. ఎప్పుడు తమ పెట్టుబడి సాయం అందుతుందా అని రైతులు ఎదురుచూస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు బంధు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఈరోజు కాంగ్రెస్ తన ప్రజాపాలనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసింది. ఇందులో ముఖ్యమంత్రితో పాటూ పలు శాఖల మంత్రులు పాల్గొన్నారు. దీనిపై కూడా కవిత స్పందించారు. ఈరోజు రిలీజ్ చేసిన అప్లికేషన్‌లో నిరుద్యోగ భృతికి దరఖాస్తు చేసుకోండి అని ఎక్కడ లేదు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చేసిన హామీ మేరకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. అలాగే జనవరి 1 నుండి గ్రామాల్లో 200 యూనిట్ల వరకు కరెంట్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. దీని ప్రకారం కొత్త సంవత్సరం జనవరి 1 నుండి దీనిని అమలు చెయ్యాలని ప్రభుత్వానికి తెలిపారు. దీంతో పాటు కొత్త పెన్షన్ రూ. 4000 కూడా జనవరి నుంచే అమలు చేయాలని సూచించారు. రేషన్ కార్డులు వెంటనే ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నట్లు కవిత చెప్పారు.

## అభయహస్తం దరఖాస్తు.. లోగో విడుదల



- నేటి నుంచే గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ
- సచివాలయంలో విడుదల చేసిన సిఎం రేవంత్, మంత్రులు
- ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న సిఎం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబ్27:**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం సచి వాలయంలో అభయ హస్తం కార్యక్రమం ప్రారంభ మైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రుల సమక్షంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాన్ని విడుదల చేశారు. ప్రజాపాలన లోగోను సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీల ప్రొఫార్మాను రూపొందించా రు. గురువారం28 వతేదీనుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ మొదలుకానుంది. జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు కృషి చేస్తోందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, పోస్టర్, దరఖాస్తు ఫారంను విడుదల చేసి ప్రజలకు భరోసా ఇచ్చారు. డిసెంబరు 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో ఐదు పథకాలకు మహా లక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తాం. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. జనవరి 7లోపు లబ్దిదారుల వివ రాలు సేకరించేందుకు యత్నిస్తున్నాం. అర్హులైన లబ్దిదా రులకు పథకాలు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ మే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్ని స్తుంది. ప్రతి మండలానికి తహసీల్దార్ బాధ్యత వహి స్తారు. ప్రతి అధికారి రోజూ రెండు గ్రామాలను సందర్శిస్తారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావిస్తోందని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తు లు పెట్టుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో రెండు గ్రూపులుంటాయని.. ఒకటి..ఎండీవో..మరొకటి ఎమ్మార్వో అని చెప్పారు. గ్రామసభల్లో మహిళలకు, పురుషులకు సపరేట్ కౌంటర్లు ఉంటాయని తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తు పెట్టుకోలేని వాళ్లు తహసీల్దార్, పంచాయితీ ఆఫీసుల్లో దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో వేల ధరఖాస్తులు వచ్చాయ న్నారు. ఇందులో ఎక్కువుగా భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వానే ప్రజల వద్దకు తీసుకువెళ్లాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. నాలుగు పేజీల అభయ హస్తం దరఖాస్తులో వివఆలు ఇలావున్నాయి. దఖాస్తుదారుని పేరు, లింగ నిర్ధారణ, కులం వివరాలు, పుట్టిన తేదీ, ఆధార్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్, వృత్తి, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చ ే య ాల ్సి ఉంటుంది. దరఖాస్తుదారుని పూర్తి చిరునామా.. ఇంటి నెంబర్, వీధి, గ్రామం, మున్సిపాలిటీ, కార్పొరేషన్, వార్డు నెంబర్, మండలం, జిల్లా వివరాలు నమోదు చేయాలి. మహాలక్ష్మి పథకం వివరాలు ఉంటాయి. ప్రతినెలా 2 వేల 500 రూపాయల ఆర్థిక సాయం అవసరమా లేదా అనే కాలం ఉంటుంది. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ కోసం వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. గ్యాస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కంపెనీ పేరు, సంవత్సరానికి ఎన్ని గ్యాస్ సిలిండర్లు వినియోగించుకుంటున్నారు అనే సంఖ్య ఇవ్వాలి. రైతుభరోసా కిందరైతునా.. కౌలు రైతునా అనే వివరాలు ఇవ్వాలి. పట్టాదారు పాసు పుస్తకం నెంబరు ఇవ్వాలి. సాగు చేస్తున్న భూమి వివరాలు అయిన సర్వే నెంబర్లు, విస్తీర్ణం వివరాలు నమోదు చేయాలి. అదే విధంగా వ్యవసాయ కూలీలకు ఏటా ఇచ్చే 12 వేల రూపాయలకు సంబంధించి ఉపాధి హామీ కార్డు నెంబర్ నమోదు చేయాలి. ఇల్లులేని అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం ఉంది. అమరవీరులు,ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అమరవీరుల పేరు, అమరలైన సంవత్సరం.. ఎఫ్ఐఆర్ నెబర్, డెత్ సర్టిఫికెట్ నెంబర్ నమోదు చేయాలి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా లేదా అనే వివరాలు ఇవ్వాలి. ఒక వేళ జైలుకు వెళ్లినట్లయితే జైలు పేరు, స్థలం, శిక్ష సంబంధించిన వివరాలు.. శిక్షా కాలం వివరాలు నమోదు చేయాలి. గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తారు. మీ నెలసరి గృహ విద్యుత్ వినియోగం ఎంత ఉంటుంది. 100 యూనిట్ల.. 200 యూనిట్ల, 200 యూనిట్లపైన ఉంటుందా అనేది నమోదు చేయాలి. అదే విధంగా కరెంట్ మీటర్ కనెక్షన్ సంఖ్య నమోదు చేయాలి. చేయూత పథకం కింద నెలకు 4 వేలు మరియు దివ్యాంగుల పింఛన్ 6 వేలు పొందేందుకు వివరాలను తెలపాలి. ప్రస్తుతం ఫించన్ పొందుతున్న వారు కొత్తగా దరఖాస్తు నమోదు చేయాల్సిన అవసరం లేదు. దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికెట్ నెంబర్. ఇతరులు అయితే వృద్యాప్య పింఛన్, వింతు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, బీడీ కార్మికుల జీవన భృతి, ÷ల్గ÷లేరియా బాధితులు, ఒంటరి మహిళ జీవన భృతి, బీడీ టెకేదార్ జీవన భీతి వివరాలు నమోదు చేయాలి. ఏ పథకం కింద అర్హులో నమోదు చేయాల్సి ఉంటుంది. రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బుల జమ చేయటంపై వస్తున్న విమర్శలపై సిఎం రేవంత్ స్పందించారు. కేసీఆర్.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ డిసెంబర్ 20వ తేదీ నుంచి మార్చి 30వ తేదీ వరకు విడదల వారీగా డబ్బులు జమ చేస్తూ వచ్చారని.. ఇప్పుడు ఎందుకు గాయ్ గాయ్ చేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్ లకు చురకలు అంటించారు. ఇకపోతే ల్గ÷తుబంధుకు ఎలాంటి పరిమితి విధించలేదన్నారు.

# రాచకొండ పరిధిలో పెరిగిన నేరాల సంఖ్య

- గత ఏడాదితో పోలిస్తే 6.8శాతం పెరుగుదల
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్27 :**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య పెరిగాయని పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి క్రైమ్ రిపోర్టును రాచకొండ సీపీ బుధవారం మీడియాకు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 6.8శాతం నేరాల సంఖ్య పెరిగిందన్నారు. గతేడాది 27664 కేసులు నమోదు అవగా.. ఈ ఏడాది 29166 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ కేసులు 25 శాతం పెరిగాయన్నారు. చైన్ స్నాచింగ్, అత్యాచారం, సాధారణ దొంగతనాలు కేసులు తగ్గాయన్నారు. చిన్నారులపై లైంగిక దాడుల కేసులు, హత్యలు, కిడ్నాప్‌లు పెరిగాయన్నారు. అలాగే డ్రగ్స్ కేసులో 12 మందిపై పీడీ యాక్ట్ నమోదు అయ్యిందన్నారు. డ్రగ్స్ 282 కేసుల్లో 698 మంది అరెస్టు అయినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. హిళపై నేరాలు 6.65 శాతం తగ్గాయన్నారు. మానవ అక్రమ రవాణా 58 కేసులో 163



మంది అరెస్ట్ అవగా.. ఆరుగురుపై పీడీ యాక్ట్ పెట్టినట్లు చెప్పారు. గేమింగ్ యాక్ట్‌పై 188 కేసులు నమోదు చేయగా వాటిలో 972 మందిని అరెస్ట్ చేశామన్నారు?. ఏడాది నేరాల్లో 5241 కేసుల్లో శిక్షలు ఖరారు అయ్యాయని చెప్పారు. కన్విక్షన్ రేట్ 62 శాతం పెరిగిందన్నారు. 20 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడిందన్నారు. సైబర్ నేరాల్లో 42 మంది అంతరాష్ట్ర, విదేశీ నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. సైబర్ నేరాల్లో నిందితుల బ్యాంక్ ఖాతాలోని 89.92 లక్షలకు నగదును ఫ్రీజ్ చేసి బాధితులకు అప్పగించామన్నారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా 64 మంది చిన్నారులను కాపాడామని.. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 136 మంది చిన్నారులను కాపాడినట్లు వెల్లడించారు. 21 బాల్య వివాహాలు నిలిపివేశామన్నారు. మెట్రో రైల్‌లలో 730 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు. కమిషనరేట్ పరిధిలో 16594 కేసులు నమోదు చేశామని.. 2900 మంది డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది 3321 ప్రమాదాలు జరగ్గా 633 మంది మృతి చెందారన్నారు. అలాగే 3205 మందికి గాయాలు అయ్యాయన్నారు. గత యేడాదితో పోలిస్తే 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు పెరిగాయన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా ఈ ఏడాది 56 కేసుల్లో 153 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. 71 మంది బాధితులకు విముక్తి కలిగించామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన 8758 ఫిర్యాదులో 4643 పరిష్కరించామని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

## మాజీ ఐఏఎస్ ఇంటిని సొంతం చేసుకునే యత్నం

### ఐపిఎస్ నవీన్ కుమార్ అరెస్ట్

**హైదరాబాద్,డిసెంబర్27 :**
ఈ మధ్య కొంతమంది పోలీసులపై తీవ్ర ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి. కొందరు భూకబ్జా కేసుల్లో ఇరుక్కుంటున్నారు. మరికొందరు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంకొందరు మాత్రం ఇల్లీగల్ పనులు చేస్తూ పోలీస్ శాఖకే మచ్చ తీసుకొస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ తరహా ఘటనలకు సంబంధించి.. చాలామంది పై స్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు ఆరోపణలు, విమర్శలు వచ్చి.. సస్పెండ్ కు గురయ్యారు. తాజాగా మరో పోలీసు అధికారిపై ఆరోపణలు రావడంతో ఆయన్ను అరెస్ట్ చేశారు. పోలీస్ అకాడమీ ఎస్పీ నవీన్ కుమార్ ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఫిర్యాదుతో ఐపీఎస్ నవీన్ కుమార్ ని అదుపులోకి తీసుకుని.. సీసీఎస్ పోలీసులు అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నారు. హైదరాబాద్ బేగంపేటలో రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఇంట్లో కొంతకాలం నుంచి ఎస్పీ నవీన్ కుమార్ అద్దెకు ఉంటున్నారు. ఫేక్ డాక్యుమెంట్స్ క్రియేట్ చేసి.. తమ ఇళ్లును సొంతం చేసుకోవాలని ఎస్పీ నవీన్ కుమార్ ప్రయత్నం చేస్తున్నారని ఉన్నతాధికారులకు భన్వర్ లాల్ ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి.. ఎస్పీ నవీన్ కుమార్ ను అదుపులోకి తీసుకుని.. విచారిస్తున్నారు.

## గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

### పలుచోట్ల భారీగా పట్టివేత

**హైదరాబాద్,డిసెంబర్27 :**
తెలంగాణ పోలీసులు డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. కొత్త సంవత్సరం వేడుకల ముందు పలుచోట్ల భారీగా గంజాయి పట్టుబడు తోంది. తాజాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో 80 కేజీల గంజాయిని ఎస్ఓటీ బృందం స్వాధీనం చేసుకుంది. విశాఖపట్నం నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తుండగా నిందితులను ఎస్ఓటీ టీం సభ్యులు పట్టుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. ఒక కారును సీజ్ చేశారు. నిందితులపై ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేశారు రాజేంద్రనగర్ పోలీసులు. ప్రస్తుతం మాదకద్రవ్యాల పై తెలంగాణ పోలీస్ శాఖ సీరియస్ గా వ్యవహరిస్తోంది.

## మహిళ పట్ల ఎస్సై అసభ్య ప్రవర్తన

### మియాపూర్ ఎస్సై గిరీశ్ కుమార్ సస్పెన్షన్

**హైదరాబాద్,డిసెంబర్27 :**
మాజీ ఎమ్మెల్యే కుమారుడు ర్యాష్ డ్రైవింగ్ కేసులో నిందితుడిని తప్పించేందుకు ప్రయత్నించిన పంజాగుట్ట సీఐ దుర్గారావు సస్పెండ్ అయ్యారు. అతనిపై విచారణ జరిపిన పోలీసు ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఇక తాజాగా మియాపూర్ ఎస్సై గిరీష్ కుమార్ కూడా సస్పెండ్ అయ్యారు. తనకు వచ్చిన సమస్యను పోలీసులతో విన్నవించుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఓ బాధితురాలితో సంబంధిత స్టేషన్ ఎస్సై అసభ్యంగా ప్రవర్తించారు. ఈ విషయం తెలుసుకున్న సైబరాబాద్ సీపీ అతడిని సస్పెండ్ చేశారు. బాధ్యత గల వృత్తిలో ఉంటూ సమాజాన్ని పరిరక్షించాల్సిన ఓ ఎస్సై దిగజారి నీచంగా ప్రవర్తించాడు. సమస్య ఉందని స్టేషన్‌కు వచ్చిన బాధిత మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఉన్న సమస్య కంటే కూడా ఎస్సై వేధింపులు తనకు మరింత ఇబ్బందికి గురిచేసింది. అమె ఫోన్ నెంబర్ తీసుకొని వేధింపులకు పాల్పడ్డాడు పోలీసు అధికారి. అతడి వేధింపులు తాళలేక బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు జరిపిన ఉన్నతాధికారులు సదరు ఎస్సైని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై గిరీష్ కుమార్ మియాపూర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల బ్యూటీషియన్‌గా పని చేస్తున్న ఓ మహిళ చీటింగ్ కేసు విషయమై స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన ఫ్రెండ్ బిజినెస్ పేరుతో సుమారు రూ.6 లక్షలు మోసం చేశాడని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె కంప్లైంట్‌ను పరిశీలించిన ఎస్సై.. సదరు వ్యక్తిని విచారణకు పిలిపించారు.
అనంతరం అతని వద్ద నుంచి డబ్బు రికవరీ చేయించారు. దీంతో ఈ కేసు తతంగం ముగిసిపోయింది. బాధితురాలికి న్యాయం జరిగిందని భావించింది. అయితే ఈ కేసు ముగిసిన తరువాత కూడా ఎస్సై గిరీష్ కుమార్ సదరు బ్యూటీషియన్ ఫోన్ నంబరు తీసుకుని వెంటపడ్డాడు. వాట్సాప్‌కు మెసేజ్‌లు పంపిస్తూ.. అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విసిగిపోయిన బాధితురాలు నేరుగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్?కు ఫిర్యాదు చేశారు. సీపీ విచారణకు ఆదేశించగా.. వేధింపులు నిజమని తేలటంతో అతడిపై సస్పెన్షన్ వేటు పడింది.

# ప్రజాపాలనపై సన్నాహక సమావేశం

- సమావేశానికి ఎమ్మెల్యేల హాజరు
- ప్రోటకాల్ పాటించడం లేదన్న సునీతా లక్ష్మారెడ్డి

**సంగారెడ్డి,డిసెంబర్27 :**
కలెక్టరేట్ ప్రజా పాలన కార్యక్రమంపై ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రజాపాలనపై సన్నాహక సమావేశంలో నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. సమావేశాలకు నాకు సమాచారం ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ గమనించాలి. సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు..ఏం అర్థం కావడం లేదు. సీఎం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాలి. రాజకీయ కక్షకి పాల్పడవద్దు...ఫ్లెక్సీల్లో మా ఫోటోలు లేవని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల అమలులు ప్రభుత్వం చేపట్టిన లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని ఎమ్మెల్యే సునితారెడ్డి అధికారులకు సూచించారు. హత్నూర ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 28నుంచి నిర్వహించే గ్రామ సభలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు స్వీకరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందాలని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ప్రజా పాలన బ్యానర్‌పై ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫోటో లేకపోవడంతో గుండ్ల మాచునూర్ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాగులదేవులపల్లి సర్పంచ్ సుధాకర్‌లు అధికారులను నిలదీశారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులందరం సమావేశం నుంచి సమావేశాన్ని బహిష్కరిస్తామని చెప్పడంతో ఎమ్మెల్యే వారికి నచ్చ చెప్పి శాంతింపజేశారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఈ నెల 28నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలలో పార్టీలకతీతంగా పారదర్శకంగా లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేస్తామని చెప్పారు. ప్రజా పాలనపై నారాయణఖేడ్‌లో నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 6 తర్వాత కూడా అర్హులు ఉంటే దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాల నాయకులు ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా యత్నిస్తే అధికారులు భయపడాల్సిన అవసరం లేదని, పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఫారాలు రిజెక్ట్ కాకుండా చూడాలన్నారు. పథకాలను అర్హులైన వారికి అందించే విషయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. అధికారులు చట్టంపరిధిలో పని చేస్తూ, అర్హులకు పథకాలు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ మాట్లాడుతూ.. ఒక్క దరఖాస్తు రిజెక్ట్ కాకుండా అన్ని దరఖాస్తులు పూరించే విధంగా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో అన్నిశాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గ్రామసభల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ ఖాతాలో రూ.10వేలు జమ అవుతాయన్నారు.

# కాశ్మీర్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం

- పేలుడు పదార్థానలు నిర్వీర్యం చేసిన సైన్యం


**శ్రీనగర్,డిసెంబర్27 :**
జమ్ముకశ్మీర్‌లో ఒక భారీ ఉగ్రవాద కుట్రను భారత సైన్యం బుధవారం భగ్నం చేసింది. శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీని భారీ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ఇండియన్ ఆర్మీకి చెందిన 'చినార్ కార్ప్స్' ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేసింది. 'శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా సమీపంలో ఐఈడీని స్వాధీనం చేసుకోవడం జరిగింది. చినార్ కార్ప్స్, జమ్ముకశ్మీర్ పోలీసులు ఒక పెద్ద ఉగ్రవాద సంఘటన జరగకుండా నిరోధించారు. ఆ ఐఈడీని లవేపురాలోనే ధ్వంసం చేశారు. కశ్మీర్‌ను ఉగ్రవాద రహితంగా మలిచేందుకు భారత సైతం నిశ్చయించుకుంది, ఆ దిశగా దూసుకెళ్తోంది' అని ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది. కొంతకాలం నుంచి ఉగ్రవాదులు భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే.. హైవేలు, రోడ్లపై ఎఇఆలను అమర్చుతున్నట్టు తెలిసింది. మెరుపుదాడులు కూడా ప్రారంభించారు. శీతాకాలం రావడంతో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఇటీవల పూంచ్‌లో ఉగ్రవాదులు భారత సైన్యంపై మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ముగ్గురు జవాన్లు అమరుల య్యారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో.. ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల్ని వేటాడటం మొదలుపెట్టింది. ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే శ్రీనగర్-బారాముల్లా హైవేపై ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ గురించి తెలుసుకోగలిగారు. ఈ ఐఈడీలు భారత సైన్యానికి గ్యాస్ సిలిండర్ల రూపంలో లభ్యమయ్యాయని సమాచారం. బుధవారం ఉదయం భద్రతా దళాలు పెట్రోలింగ్ చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమయంలో శ్రీనగర్-బారాముల్లా హైవేపై లావేపురా వద్ద గ్యాస్ సిలిండర్ అనుమానాస్పద స్థితిలో పడి ఉండటాన్ని చూశారని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ట్రాఫిక్ మార్గాన్ని మార్చడం జరిగిందని అన్నారు. అనంతరం బాంబు నిర్వీర్య విభాగానికి సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకున్నారన్నారు. బాంబు స్క్వాడ్ ఆ ఐఈడీని నిర్వీర్యం చేసి, ఒక పెద్ద ప్రమాదాన్ని నిరోధించిందని అధికారులు వెల్లడించారు. ఐఈడీని నిర్వీర్యం చేసిన అనంతరం పరిస్థితుల్ని సమీక్షించి.. రోడ్డుపై రాకపోకల్ని పునరుద్ధరించడం జరిగిందని అధికారులు చెప్పారు. కాగా.. నవంబర్‌లో కూడా ఇలాంటి భారీ ఉగ్రకుట్రనే భారత సైతం భగ్నం చేసింది. జమ్మూలోని నర్వాల్-సిధ్రా హైవేపై టిఫిన్ బాక్స్‌లో అమర్చిన 2 కిలోల బరువున్న టైమర్ ఆధారిత ఐఈడీని జమ్ముకశ్మీర్ పోలీసులు కనుగొన్నారు. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో పోలీసు పోస్టు సమీపంలోని రోడ్డుపై అనుమానాస్పద వస్తువు పడి ఉండటంపై అధికారులకు సమాచారం అందింది. అప్పుడు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో పాటు పోలీసు బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, బాంబును అక్కడి నుంచి తొలగించారు.

# ఉత్తరాది నుంచి చలిగాలులు

### పెరుగుతున్న చలి



**హైదరాబాద్,డిసెంబర్27 :**
రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఉత్తరాది నుంచి తెలంగాణలోకి బలమైన గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరో రెండ్రోజుల పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని పేర్కొన్నారు. జనవరి ఒకటో తేదీ తర్వాత చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మరో



వైపు హైదరాబాద్ శివారులో చలిపులి పంజా విసురుతోంది. ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. చలి తీవ్రత పెరగటంతో చిన్నారుల్లో నిమోనియా సహా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గవదబిళ్లల సమస్యలతో చిన్నారులు భారీగా ఆసుపత్రుల్లో చేరుతున్నారని చెప్పారు.

## ఉరేసుకుని తల్లీకూతుళ్ల ఆత్మహత్య

- ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**మంచిర్యాల,డిసెంబర్27 :**
మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలో విషాదం నెలకొంది. తల్లీకుమార్తె ఇంట్లోనే ఉరేసుకున్నారు. తల్లి, సోదరి శవాలను చూసి తమ్ముడు తల్లడిల్లిపోయాడు. చెన్నైకి చెందిన మురుగన్, ధనలక్ష్మి దంపతులు కొన్నేండ్ల క్రితం మందమర్రికి వలసొచ్చారు. ఈ దంపతులకు కూతురు, కుమారుడు ఉన్నారు. ఇక అప్పడాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. భర్త పని నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ధనలక్ష్మి(36), ఆమె కుమార్తె జీవని(16) ఉరేసుకున్నారు. వారి కుమారుడు సిద్ధూ ఉదయం లేచి చూసేసరికి తల్లి, అక్క శవాలుగా కనిపించడంతో సొమ్మసిల్లి పడిపోయాడు. అనంతరం తమ బంధువులకు సమాచారం అందించాడు.అయితే ప్రతి రోజు వ్యాపారం ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే మురుగన్ నిన్న రాత్రి నుంచి ఇంటికి రాకపోవడం, అతడి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ కావడం అనుమానాలను రేకెత్తిస్తోంది. ఘటనాస్థలాన్ని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వటపత్రసాయిగా నారసింహుడు

**యాదాద్రి,డిసెంబర్27 :**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం స్వామివారు 'వటపత్రసాయి' అలంకారంలో ఆలయ తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు ప్రళయకాలములో పరమాత్మ బాలముకుందుడిగా మర్రి ఆకుపై పాలకడలిలో పవళించిన తీరు అపూర్వ ఘట్టమని అర్చకులు వెల్లడించారు. సాయంత్రం స్వామిని వైకుంఠనాథుడు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. రామకృష్ణరావు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు నోడల్ అధికారులు

- ఉమ్మడి జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ నియామకం

**హైదరాబాద్,డిసెంబర్27 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమానికి ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులను నియమించారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.. ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులు బాధ్యతలు నిర్వహిస్తారు. హైదరాబాద్ – కె.నిర్మల, వరంగల్ – వాకాటి కరుణ, కరీంనగర్ – శ్రీదేవసేన, మహబూబ్‌నగర్ – టి.కె.శ్రీదేవి, ఖమ్మం – ఎం.రఘునందన్‌రావు. రంగారెడ్డి – ఇ.శ్రీధర్, మెదక్ – ఎస్.సంగీత, ఆదిలాబాద్ – ఎం. ప్రశాంతి, నల్గొండ – ఆర్.వి.కర్ణన్, నిజామాబాద్ – క్రిస్టినాను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

## దరఖాస్తులను తిరస్కరించరాదు

### అధికారులకు మంత్రుల సూచన

**కరీంనగర్,డిసెంబర్27 :**
ప్రజల నుంచి వచ్చే అన్ని దరఖాస్తులను స్వీకరించాలని, ఎట్టి పరిస్థితులోనూ అధికారులు తిరస్కరించకూడదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లబ్దిదారుల అర్హత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం.. వారి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా, ఆరోగ్యశ్రీ చికిత్స రూ.10 లక్షలకు పెంచామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో మరో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తుల స్వీకరణ పక్రియను మొక్కుబడిగా కాకుండా.. అధికారుల్లోనూ మార్పు వచ్చిందని ప్రజలు భావించేలా పని చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా పోలీసులు ఫ్రెండ్లీగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తులు స్వీకరణలో తగిన జాగ్రత్తలు వ్యవహరించకపోతే మధ్య దళారులు తయారవుతారని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. త్వరలో సిటిజన్ చార్టర్ ఏర్పాటు చేసి.. జవాబుదారీతనంతో విధులు అందించేందుకు యూనియన్ నాయకులతో మాట్లాడుతున్నామన్నారు. పదేళ్ల తర్వాత దరఖాస్తు చేసుకొనే అవకాశం వచ్చిన దృష్ట్యా.. పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్27 :**
బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. సోహెల్ పంజాగుట్టలో రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమయ్యాడు. అయితే ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు డ్రైవర్‌ను లొంగిపొమ్మని చెప్పాడు. తనకు బదులు డ్రైవర్ అబ్దుల్‌ను పోలీస్ స్టేషన్‌కు పంపించాడు. ప్రమాదం చేసి నేరుగా ముంబైకి వెళ్లిపోయిన సోహెల్.. అక్కడి నుంచి దుబాయ్‌కి పారిపోయాడు. ఈ క్రమంలో సోహెల్ కోసం పంజాగుట్ట పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దుబాయ్‌లో ఉన్న సోహెల్‌ను రప్పించేందుకు పంజాగుట్ట పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

ఫోకస్ న్యూస్



# ఉత్కంఠ విజయంతో షాకిచ్చిన పెర్త్ స్కార్చర్స్



ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ 15వ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. పెర్త్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ తలపడ్డాయి. మెల్‌బోర్న్ జట్టు కెప్టెన్ నిక్ మాడిసన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అందుకు తగ్గట్టుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన పెర్త్ స్కార్చర్స్ జట్టుకు శుభారంభం లభించలేదు. తొలి ఓవర్ 5వ బంతికి ఓపెనర్ జాక్ క్రాలీ (1), ఆ తర్వాత కూపర్ కొన్నోలీ (0) అవుటయ్యాడు. 4 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన పెర్త్ స్కార్చర్స్ జట్టును కెప్టెన్ ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ ఆదుకున్నారు. మూడో వికెట్‌కు హార్డీ (57), జోష్ ఇంగ్లిస్ (64) సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత లారీ ఎవాన్స్ 24 పరుగులు చేసింది. కాగా, జట్టు మొత్తం 150 పరుగుల మార్కును దాటింది. 16 ఓవర్లలో 155 పరుగుల మార్కును దాటిన పెర్త్ స్కార్చర్స్ జట్టు భారీ స్కోర్ చేస్తుందని భావించారు. కానీ, డెత్ ఓవర్లలో మెరుపు బౌలింగ్ ఎటాక్ నిర్వహించిన మెల్ బోర్న్ రెనెగేడ్స్ బౌలర్లు బ్యాక్ టు బ్యాక్ వికెట్లు పడగొట్టారు. దీంతో పెర్త్ జట్టు 5 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. దీంతో పెర్త్ స్కార్చర్స్ జట్టు 19.4 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. పెర్త్ స్కాటర్స్ ఇచ్చిన 163 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌కు శుభారంభం అందినా మిడిల్ ఆర్డర్‌లో కుప్పకూలింది. 4వ ఆర్డర్‌లో షాన్ మార్ష్ 36 బంతుల్లో 3 సిక్సర్లు, 4 ఫోర్లతో 59 పరుగులు చేసినా, మిగతా బ్యాట్స్‌మెన్‌లకు మద్దతు లభించలేదు. చివరకు మెల్‌బోర్న్ రెనిగేడ్స్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 149 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో పెర్త్ స్కార్చర్స్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. పెర్త్ స్కార్చర్స్ ప్లేయింగ్ %శ×%: కూపర్ కొన్నోలీ, జాచ్ క్రాలే, ఆరోన్ హార్డీ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), లారీ ఎవాన్స్, నిక్ హాబ్సన్, అష్టన్ అగర్, జే రిచర్డ్‌సన్, ఆండ్రూ టై, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, లాన్స్ మోరిస్.మెల్బోర్న్ రెనెగేడ్స్ ప్లేయింగ్ %శ×%: జో క్లార్క్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), జేక్ ఫ్రేజర్–మెక్‌గర్క్, నిక్ మాడిన్సన్ (కెప్టెన్), షాన్ మార్ష్, జోనాథన్ వెల్స్, విల్ సదర్లాండ్, టామ్ రోజర్స్, కేన్ రిచర్డ్‌సన్, ఆడమ్ జంపా, ముజీబ్ రెహమాన్.

# రాణించిన రాహుల్..

## 245 పరుగులకు టీమిండియా ఆలౌట్



సెంచూరియన్ వేదికగా జరుగుతున్న దక్షిణాఫ్రికా–టీమిండియా తొలి టెస్ట్ మ్యాచ్?లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ అద్భుత సెంచరీ చేసి టీమిండియాను కష్టాల నుంచి గట్టెక్కించాడు. కేఎల్ రాహుల్ 137 బంతుల్లో 101 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి, లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌తో కలిసి జట్టు స్కోరును 245 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ ను అందించాడు. కేఎల్ ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. కేఎల్ రాహుల్ మినహా ఇతర భారత బ్యాట్స్‌మెన్ యాభై పరుగుల మార్కును తాకలేకపోయారు. 208/8 ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. ఈరోజు 37 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. 238 పరుగుల స్కోరుపై టీమిండియాకు తొలి దెబ్బ తగిలింది. 22 బంతుల్లో 5 పరుగులు చేసి గెరాల్డ్ కోయెట్జీ వేసిన బంతికి మహ్మద్ సిరాజ్ ఔటయ్యాడు. ఆ తర్వాత.. కేఎల్ రాహుల్ నాండ్రే బెర్గర్ బంతికి పెవిలియన్ బాట పట్టాడు. ఇదిలా ఉంటే.. కేఎల్ రాహుల్ కు సౌతాఫ్రికా గడ్డపై ఇది రెండో సెంచరీ. దక్షిణాఫ్రికా తరఫున కగిసో రబాడ అద్భుత బౌలింగ్ చేశాడు. రబాడ 20 ఓవర్లలో 59 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. ఆ తర్వాత.. తొలి టెస్టు ఆడుతున్న నాండ్రే బెర్గర్ 3 వికెట్లు పడగొట్టాడు. మార్కో యూన్సెన్, గెరాల్డ్ కోయెట్జీ తలో వికెట్ తీశారు.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. నిర్ణీత వ్యవధిలో భారత బ్యాట్స్‌మెన్ పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 17 పరుగులు చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 5 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. శుభ్‌మన్ గిల్ 2 పరుగులు, విరాట్ కోహ్లీ 38, శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశారు. అయితే ఇప్పుడు భారమంతా భారత బౌలర్లపైనే.. వారు సౌతాఫ్రికా బ్యాటర్లను ఎలా కట్టడి చేస్తారో చూడాలి.

## 500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు

# 11 వికెట్ల దూరంలో అశ్విన్



37 సంవత్సరాల రవిచంద్రన్ అశ్విన్ కూడా 500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు 11 వికెట్ల దూరంలో ఉన్నాడు. మరి తొలిరోజు వరుణుడి ఆటంకం లేకుండా మ్యాచ్ సజావుగా సాగితే రెండు ఇన్నింగ్స్ లో కలిపి 11 వికెట్లు చకచకా తీసేస్తే తను కూడా 500 వికెట్ల క్లబ్ లో చేరుతాడు. భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించుకుంటాడు.నిజంగా అశ్విన్ అంత ప్రతిభావంతుడైన క్రికెటర్ అయినప్పటికి తనకి రావల్సినంత పేరు రాలేదని అంతా అంటుంటారు. మరి అది అతనికి వరమో, శాపమో తెలీదు కానీ, మిగిలిన క్రికెటర్లలా ఎప్పుడూ మీడియాలో హైలెట్ కాలేదు. అయితే తను కూడా ఎప్పుడూ దానిగురించి ఆలోచించలేదు. తన పనిని తాను సైలెంట్ గా చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఇప్పుడు 500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు కేవలం 11 వికెట్ల దూరంలో ఉండేసరికి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఏమిటి? అశ్విన్ 500 వికెట్లకి దగ్గరలో ఉన్నాడా? అంటున్నారు. 94 టెస్ట్ మ్యాచ్ ల్లోనే అశ్విన్ 489 వికెట్లు తీసుకున్నాడు. అయితే తనకన్నా ముందు మురళీధరన్ (800), షేన్ వార్న్(708), జేమ్స్ అండర్సన్(690), అనిల్ కుంబ్లే(619), స్టువర్ట్ బ్రాడ్(604), గ్లేన్ మెక్‌గ్రాత్(563), వాల్ష్(519), నాథన్ లియోన్ (501) ఉన్నారు. అయితే భారత్ లో చూస్తే మాత్రం అనిల్ కుంబ్లే (619) ఒక్కరే ఉన్నారు. అంటే 500 వికెట్ల క్లబ్ లోకి అశ్విన్ చేరితే రెండో బౌలర్ గా చరిత్ర సృష్టించనున్నాడు. అయితే దురదృష్టం ఏమిటంటే మొదటి టెస్ట్ మ్యాచ్ లో అశ్విన్ కు ఆడే అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. సెంచూరియన్ పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా నలుగురు పేసర్లతో బరిలోకి దిగే అవకాశాలున్నాయి. ఒకవేళ అశ్విన్ ఈ మ్యాచ్ ఆడినా.. 11 వికెట్లు తీయడం అసాధ్యంగానే ఉంది. ఎందుకంటే పేస్‌కు అనుకూలించే పిచ్ పై అశ్విన్ స్పిన్ మంత్రం పనిచేయదని అంటున్నారు. ఒకవేళ రెండు టెస్టులు ఆడితే మాత్రం అశ్విన్ కసిగా బౌలింగ్ చేసి రికార్డు సృష్టిస్తాడని నెట్టింట అభిమానులు ధంకా బజాయించి మరీ చెబుతున్నారు.

# ఎంఎస్ ధోని స్పెషల్ జాబితాలో చేరిన కేఎల్ రాహుల్



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ అజేయ అర్ధ సెంచరీ సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహేంద్ర సింగ్ ధోనీ, రిషబ్ పంత్ రికార్డులను సమం చేయడం కూడా విశేషం. ఈ మ్యాచ్‌లో, 6వ నంబర్‌లో బ్యాటింగ్ చేస్తోన్న కేఎల్ రాహుల్ 105 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 70 పరుగులతో తొలిరోజు అజేయంగా నిలిచాడు. దీనితో పాటు, అతను మూడు ఫార్మాట్లలో ఒక విదేశీ పిచ్‌పై 50o పరుగులు చేసిన మూడవ భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహేంద్ర సింగ్ ధోనీ, రిషబ్ పంత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. విదేశాల్లో జరిగిన వన్డే, టీ20, టెస్ట్ క్రికెట్‌లో పంత్, ధోనీ 50o స్కోర్‌ల ప్రత్యేక రికార్డును లిఖించారు. అంతకుముందు విదేశాల్లో జరిగిన వన్డే, టీ20 క్రికెట్‌లో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన కేఎల్ రాహుల్ 50o పరుగులు చేసి మెరిశాడు. టెస్టుల్లోనూ వికెట్ కీపర్‌గా ప్రమోట్ అయిన రాహుల్.. దక్షిణాఫ్రికాపై హాఫ్ సెంచరీ సాధించాడు. దీని ద్వారా ధోనీ–పంత్ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డు జాబితాలో కేఎల్ రాహుల్ చేరిపోయాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 8 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసింది. ఇక రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్.. 65 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 232 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో కేఎల్ రాహుల్ (89), మహ్మద్ సిరాజ్ (5) క్రీజులో నిలిచారు.

# ఆఫ్గాన్ సిరీస్ కి 'టీ 20 కెప్టెన్' రోహిత్ శర్మ!



కెప్టెన్ రోహిత్ శర్మకు ఒక సరికొత్త అవకాశం మళ్లీ తలుపు తట్టేలాగే కనిపిస్తోంది. ఎందుకంటే 2024లో ఆఫ్గానిస్తాన్ తో ప్రారంభమయ్యే టీ 20 సిరీస్ కి హార్దిక్ పాండ్యా దూరమయ్యేలా ఉన్నాడు. అతనింకా గాయం నుంచి కోలుకోలేదు. అలాగే ప్రస్తుతం టీ 20 తాత్కాలిక కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ కూడా గాయంతో రెస్ట్ తీసుకుంటున్నాడు. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ ముందు మళ్లీ రోహిత్ శర్మ ఒక్కడే కనిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్ నకు ముందు ఆటగాళ్లను అంచనా వేసే ఏకైక సిరీస్ గా దీనిని పేర్కొంటున్నారు. మరి రోహిత్ శర్మ ఎలా ఆడతాడు? ఆడిస్తాడు? అనేదానిపై ప్రపంచ కప్ కెప్టెన్సీ ఆధారపడి ఉందని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. 2024 , జనవరి 11, 14, 17 తేదీల్లో అఫ్ఘానిస్థాన్ జట్టు మూడు టీ20ల సిరీస్ ఆడేందుకు భారత్‌లో పర్యటించనుంది. మొహాలీ, ఇండోర్, బెంగళూరు వేదికల్లో ఈ మ్యాచ్ లు జరగనున్నాయి. అయితే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా సైతం బరిలోకి దిగుతారని అంటున్నారు. అదే జరిగితే టీ 20 ప్రపంచకప్ లో కూడా ఆడతారా? అనే చర్చ అప్పుడే మొదలైంది. టీమిండియాకు గాయాల బెడద ఎక్కువైంది. ఇప్పటికే మహ్మద్ షమీ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, ఇంకా కొత్త ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ అందరూ గాయాలపాలై క్రికెట్ కి దూరంగా ఉన్నారు. రుతురాజ్ వేలికి గాయమైంది. దీంతో అఫ్ఘాన్‌తో సిరీస్‌లో అతడు ఆడే అవకాశాలు తక్కువేనని అంటున్నారు. సూర్యకుమార్ అయితే ఫిబ్రవరి పడుతుందని అంటున్నారు. హార్దిక్ అయితే ఏకంగా ఐపీఎల్ మ్యాచ్ లతో, ముంబై కెప్టెన్ గా రీ ఎంట్రీ ఇస్తాడని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మరి సీనియర్స్ పరిస్థితేమిటి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. అలాగే వారు జట్టులోకి వస్తే జూనియర్స్ మాటేమిటని కూడా అంటున్నారు. ప్రస్తుతం ప్రతిభావంతులు ఎక్కువ కావడంతో టీమ్ ఇండియాలో స్థానం కోసం ఎవరిని ఎంపిక చేయాలనేది టీమ్ మేనేజ్మెంట్ కి పెద్ద తలనొప్పిగా మారింది. అఫ్ఘాన్ తో టీ 20కి భారత జట్టు ఇలా ఉండవచ్చు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, యశస్వి జైశ్వాల్, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జితేశ్ శర్మ, సంజూ శాంసన్, అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్

# ఈగిల్‌లో కొత్త రవితేజను చూస్తారు




రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.

# 12ననే గుంటూరు కారం రిలీజ్

### కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్



సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంట్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై అసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.


# ఫిబ్రవరి 2న బ్యాండ్ మేళం



సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కు రిలీజ్ డేట్ ఫిక్సయింది. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా విడుదల తేదీని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ ఓ ఆసక్తికరమైన పిక్‌ని మేకర్స్ వదిలారు. ఈ పిక్‌లో గుండుతో ఉన్న సుహాస్.. అద్ధం ముందు నిలబడినట్లుగా చూపించారు. అయితే అద్దంలో మాత్రం జుట్టుతో ఉన్నట్లుగా కనిపిస్తుండటం చూస్తుంటే.. ఇదే సినిమాకు కీ పాయింట్ అనేది అర్థమవుతోంది. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.–

# ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా...

### దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి



సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు.÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.



# బార్బీ గాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాల్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్–కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళు_న్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.